హిందూ సమ్మేళనం విజయవంతం

విశ్వంభర, బోడుప్పల్: బోడుప్పల్ సర్కిల్ లోగల మారుతీ నగర్ శ్రీ దాసాంజనేయ స్వామి సహిత శ్రీఅన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన మారుతీ నగర్ బస్తి తో పాటు 30 కాలనీల హిందూ సమ్మేళన కార్యక్రమం విజయమైంది. ఈ కార్యక్రమంలో సమృద్ధి డాన్స్ స్కూల్ చిన్నారుల నృత్య ప్రదర్శన, వివిధ కాలనీల నుండి విచ్చేసి హైందవ ధర్మ గీతాలు పాడారు, ప్రొఫెసర్ డా. వెంకటరమణ అల్లూరి సీతారామ రాజు ఏకపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హిందూ సమ్మేళనం ఆహ్వాన సమితి అధ్యక్షులు సిలివేరు శంకర్ ప్రజాపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి, కాశి విశ్వనాథ పీఠాధిపతి శ్రీ దుర్గానందాపురి స్వామిజి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశం, ధర్మం అనే విషయాలలో కేవలం మాటలలో కాకుండా చేతలలో కూడా ముందుకు వచ్చే చైతన్యం, ధైర్యం అందరికి ఉండాలన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన గీతా పరివార్ రాష్ట్రీయ ప్రచారక్ డా. శీల్పా దీదీ మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ విలువలతో బలోపేతం కావాలని, పర్యావరణాన్ని కాపాడుకునేందుకు లక్షల మొక్కలు నాటాలని, దేశ పౌరుడుగా మన బాధ్యతలు విధులు ఇంట్లో వున్నా తల్లిదండ్రుల నుండే మొదలవ్వాలన్నారు. పిల్లలకు మంచి చేడు వ్యత్యాసాన్ని బోధించి ధర్మ మార్గం లో నడిపించాలనీ కోరారు. ముఖ్య వక్తగా విచ్చేసిన ఆర్ ఎస్ ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచార ప్రముఖ్ కట్ట రాజగోపాల్ మాడ్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది ఉత్సవాలలో మనమందరం ఈ రకంగా ప్రత్యక్షంగా పాల్గొని మన హిందుత్వ వైభవాన్ని చాటిచెప్పడం గొప్ప విషయము మాత్రమే కాదు మనకు అత్యంత గౌరవమని , సంఘంలో వ్యక్తి నిర్మాణం ఏ రకంగా జరుగుతుందో స్వయం సేవకులను చూస్తే అర్థమౌతుందన్నారు. గౌరవ అతిథి గా విచ్చేసిన రిటైర్డ్ డివిషనల్ మేనేజర్ ఒఐసిఎల్, హై కోర్ట్ న్యాయవాది గడప నాగయ్య మాట్లాడుతూ 30 కాలనీల సంగమంగా సమాజం లో ఏకాత్మత భావం చాటేవిదంగా సమైక్యతను జాగృతం చేయడంకోసం హిందూ సమ్మేళనాలు మార్గదర్శకాలుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సమితి ప్రధాన కార్యదర్శి వడ్ల ముత్యమా చారి ఉపాధ్యక్షులు ఎన్.రామచంద్ర మూర్తి, ఎం.జగన్నాధం, అరుణ్ కుమార్ పాండే, జి.యాదగిరి, అర్ధ ధర్మ రెడ్డి, ఇ.లక్ష్మీనారాయణ, జి. చంద్రశేఖర్, బచు గణేశం, కార్యదర్శులు వినోద్, జి.రాజీ రెడ్డి, రమేష్ గౌడ్, మహిళా సభ్యులు సిలివేరు శ్యామారాణి, నర్మద, గౌరీ, సులోచన, కె. విజయలక్ష్మి, 30 కాలనీల అధ్యక్షులు వారి కార్యవర్గం, ఉప్పల్ బాగ్ మరియు బోడుప్పల్ నగర్ అర్ ఎస్ ఎస్, వీ హెచ్ పీ నాయకులు, వందలాది హిందూ బంధువులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్ల రద్దుకు దేశవ్యాప్త నిరసనలు

విశ్వంభర, హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక కార్మిక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని వివిధ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. దేశవ్యాప్తంగా నిర్వహించిన నిరసన దినాన్ని బ్లాక్ డేగా పాటిస్తూ కార్మిక సంఘాలు ఆందోళనలు చేపట్టాయి. ఈ సందర్భంగా హైదరాబాదులో బుధవారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ... కొత్త కార్మిక చట్టాలు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని ఆరోపించారు. ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమం వంటి అంశాల్లో ఈ చట్టాలు ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గంపై ఒత్తిడి పెంచే విధానాలను అనుసరిస్తోందని విమర్శించారు. కార్మిక హక్కులను కాపాడేందుకు ఈ చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

తెలుగు విశ్వవిద్యాలయంలో కుల వివక్ష - ఎస్సీ సెల్‌కు ఫిర్యాదు

విశ్వంభర, బాచుపల్లి: సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో జర్నలిజం విభాగాధిపతి తనపై కుల వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తూ ఒక ఎస్సీ విద్యార్థి విశ్వవిద్యాలయ ఎస్సీ/ఎస్టీ సెల్‌కు మార్చి 31నఫిర్యాదు చేసారు. విద్యార్థి తెలిపిన వివరాల ప్రకారం, విభాగాధిపతి విద్యార్థులతో సమావేశాలకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వడంలేదని ఆరోపించారు. అకాడమిక్ సమావేశాల్లో కూర్చోవడానికి సీటు ఇవ్వకుండా అవమానించడం, "మా విభాగమే తలనొప్పి" అంటూ వ్యాఖ్యలు చేయడం వంటి ఘటనలు జరిగాయని పేర్కొన్నారు. అదేవిధంగా, సంబంధిత అధ్యాపకుడు తనను వాట్సాప్‌లో బ్లాక్ చేయడం వల్ల అకాడమిక్ విషయాలపై నేరుగా మాట్లాడే అవకాశాన్ని కూడా నిరాకరించారని తెలిపారు. ఈ చర్యలు యూజీసీ సమానత్వ నియమావళి (2025-26), కుల వివక్ష నిరోధక నోటిఫికేషన్ (2012), భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 17తో పాటు ఎస్సీ/ఎస్టీ అఘాతాల నివారణ చట్టం, 1989కు విరుద్ధమని విద్యార్థి ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనేవిచారణ జరపాలని, సమాన హక్కులు కమ్యూనికేషన్ అవకాశాలు కల్పించాలని, అధ్యాపకులకు కుల సమానత్వంపై అవగాహన కల్పించాలని కోరారు. అలాగే సంబంధిత విభాగాధిపతిని సస్పెండ్ చేసి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదును యూజీసీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కమిషన్, సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ,జిల్లా కలెక్టర్, తెలంగాణ ఉన్నత విద్యామండలికి కూడాపంపనున్నట్లు విద్యార్థితెలిపారు. కాగా, ఈఅంశంలోవిద్యార్థికి పూర్తి మద్దతుఇస్తామని ఏఐఎస్ఓతెలంగాణ రాష్ట్రకన్వీనర్ ప్రకటించారు.

ప్రజాపాలనతోనే రైతులకు న్యాయం

విశ్వంభర, సిద్దిపేట: సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తు ందని మార్కెట్ కమిటీ ఛైర్మన్ మీసం మహేందర్ అన్నారు. చిన్నకోడూరు మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన పాలకవర్గ సమావేశంలో మహేందర్ మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలు పునరావృతం కాకుండా ఎప్పటికప్పుడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వివేక్ సహకారంతో తీర్చుతామన్నారు. తమ పాలకవర్గం ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధిగా పనిచేస్తుందని చెప్పారు. వరి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. గంగాపూర్‌లో మూతపడిన మిర్చి మార్కెట్‌ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఏంసీ వైస్ ఛైర్మన్ బుస్సా రాజశేఖర్, డైరెక్టర్లు నముండ్ల వినోద్, రాజ వర్ధన్ రెడ్డి, విజయ్ రెడ్డి, పాకాల భూపతి రెడ్డి, మహమ్మద్ సలీం, తాళ్లపల్లి రాజు, సింగిరాల బాల్ లక్ష్మి, దేవరాయ సోనీ, ద్యావ కరుణాకర్, మాచిరెడ్డి మహిపాల్ రెడ్డి, రాగుల అశోక్, గుండెల్లి నాగరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధ తల్లిదండ్రుల ఆలనా పాలన చూడడం బిడ్డల బాధ్యత: ఆర్డీవో శ్రీదేవి

విశ్వంభర, చందూరు: గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం బుధవారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిక చేసిన 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువైన సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ, సమాజంలో నిజంగా అర్హులైన పేదలను గుర్తించి వారికి నిరంతరంగా సహాయం చేయడం అభినందనీయమన్నారు. దానం చేసే మనసు కొద్దిమందికే ఉంటుందని, 28 నెలలుగా ప్రతి నెలా నిరంతరం సేవలు అందించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవడం పిల్లల బాధ్యత అని, చిన్నతనంలో తల్లిదండ్రులు మనల్ని చూసుకున్నట్లే, వృద్ధాప్యంలో వారిని మనం ఆదుకోవాలని సూచించారు. గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ, గత 28 నెలలుగా రూ.9 లక్షల విలువైన నిత్యావసర సరుకులను పంపిణీ చేయడంతో పాటు, పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మరణించిన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. త్వరలో వాటర్ ట్యాంక్ సెంటర్‌లో చలివేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పులిపాటి రాధిక తదితరులు పాల్గొన్నారు.

అంత్యోదయ కార్డులను పునరుద్ధరించాలి

విశ్వంభర, ఇసుగుర్తి: రద్దుచేసిన అంత్యోదయ అన్నయోజన కార్డులను పునర్ధరించాలని కోరుతూ దిశ కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ అనిల్ కు బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన చాంబర్లో వినతి పత్రం అందజేశారు. గత 3సం.ల క్రితం అప్పటి పౌరసఫరాల శాఖ అధికారులు మానుకోట జిల్లాలోని అల్పాదాయ ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాల వారికి, భర్తను కోల్పోయిన పేద మహిళలకు అంత్యోదయ కార్డులు మంజూరు చేశారని,వీటిని మధ్యలోనే రద్దు చేశారని దీంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే పునరుద్ధరించాలని,కొత్తవారి కి సైతం కొత్తగా కార్డు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న,పెర్మండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పేద ఆర్యవైశ్యుల కోసం వైకుంఠ భవన్

విశ్వంభర, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్రన్న కుంట బజార్ లో నాగులమ్మ గుడి వెనుక భాగంలో పేద ఆర్యవైశ్యులు మరణిస్తే వారి కర్మ కాండల కొరకు బుధవారం పట్టణ ఆర్య వైశ్య మహాసభ మాజీ ప్రధానకార్యదర్శి కలకోట లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మిత్రులు కొనుగోలు కొరకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్య వైశ్య మహాసభ నాయకులు మాట్లాడుతూ, అగ్ర కుల ఆర్యవైశ్యులలో కూడా ఎంతో మంది పేద ఆర్యవైశ్యులు ఉన్నారని,సొంత ఇండ్లు లేక అద్దె ఇళ్లలో ఉంటూ జీవనాన్ని కొనసాగుతున్నారని తెలిపారు. కుటుంబ సభ్యుల లో ఎవరైనా మరణిస్తే అద్దె యజమానులు దహన సంస్కారాలకు అంగీకరించక పోవడంతో ఎన్నో ఇబ్బందులకు గురై తున్నారని,వారి కొరకు వైకుంఠ కర్మకాండ భవన్ నిర్మించినట్లు ఐతే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఆధ్యాత్మిక, సమాజ సేవ,దాన ధర్మాల్లో ముందు ఉండే ఆర్యవైశ్యులు పేద ఆర్య వైశ్యుల కొరకు నిర్మించే ఈ భవన్ కు సహరించాలని తెలిపారు. త్వరలో త్వరలో పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులతో చర్చించి శంకుస్థాపన కార్యక్రమానికి ఏర్పాట్లు చేయనున్న ట్లు తెలిపారు.స్థలం పరిశీలించిన వారిలో జిల్లా ఆర్య వైశ్య మహా సభ మాజీ యువజన సంఘం అధ్యక్షుడు మీలా వంశీ ఉపాధ్యక్షులు బిక్కుమల్ల కృష్ణ, రాచకొండ శ్రీనివాస్,బచ్చు పురుషోత్తం, పట్టణ ఆర్యవైశ్య మహాసభ మాజీ కన్వీనర్ కుక్కడపు శ్రీనివాస్, వెంపటి శబరినాథ్, కంద గట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ కొరత తగ్గించాలని నిరసన

విశ్వంభర, హైదరాబాద్ : నాచారం చౌరస్తాలో ఆటో ఎల్పీజీ, సిఎన్జి గ్యాస్ కొరత, అధిక ధరలపై నిరసన వ్యక్తం చేస్తూ బీఆర్‌టీయూ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. చౌరస్తా నుంచి మల్లాపూర్ ఇండియన్ గ్యాస్ పంపు వరకు భారీగా ర్యాలీ నిర్వహించి, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్యాస్ కొరతను వెంటనే నివారించాలని, ధరలను నియంత్రించాలని, ఆటో డ్రైవర్లకు సహాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా, బ్లాక్‌లో గ్యాస్ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫైనాన్స్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న డ్రైవర్లపై ఒత్తిడి చేయవద్దని, అలాగే లైసెన్సుల జారీ, రీన్యువల్ ప్రక్రియను సులభతరం చేయాలని రవాణా శాఖను కోరారు.

జిమ్ సెంటర్ ను ప్రారంభించిన సబితా రెడ్డి

విశ్వంభర, మహేశ్వరం : మహేశ్వరం మండల కేంద్రంలోని రిలయన్స్ స్మార్ట్ పాయింట్ బిల్డింగ్ 2వ అంతస్తులో సీతారాం నాయక్ నూతనంగా ఏర్పాటు చేసిన అస్తం ది రియల్ జిమ్ ను డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి , మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ జిమ్ కు వచ్చి, ఉదయం సాయంత్రం జిమ్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు, ప్రతి ఒక్కరూ పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కమిషన్ చైర్మన్ ను కలిసిన అరుణ్

విశ్వంభర, ఢిల్లీ : తెలంగాణలో బీసీల రాజ్యాధికార పోరాటానికి మద్దతు కోరుతూ టైగర్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకుడు ఆర్ అరుణ్, జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ సాద్వి నిరంజని జ్యోతిని ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీలకురాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. రాష్ట్రంలో బీసీలహక్కుల సాధనకోసం పోరాటాన్ని బలపర చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి : వి హెచ్

విశ్వంభర, అంబర్ పేట: జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని మాజీ రాజ్యసభ సభ్యుడు వి హనుమంతరావు అన్నారు. జాతీయ జెండా రూపకల్పన దినోత్సవం సందర్భంగా అంబర్‌పేటలో పలు చోట్ల జెండా ఆవిష్కరించి పింగళి వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పింగళి వెంకయ్యకు మహాత్మా గాంధీ సూచనలతో జాతీయ జెండా రూపుదిద్దుకుందని తెలిపారు. ఇలాంటి గొప్ప సేవ చేసిన వ్యక్తికి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి లేఖ రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోత రోహిత్ ముదిరాజ్, రాజేష్ అగర్వాల్, లక్ష్మణ్ యాదవ్, పుల్ల నారాయణస్వామి, దిడ్డి రాం బాబు, పులి జగన్ సత్తిబాబు గౌడ్, శంభుల శ్రీకాంత్ గౌడ్, రామ్మోహన్, గడ్డం శ్రీధర్ గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, కోటం అనిల్, రావుల సుధాకర్, సి సుధాకర్, మహేష్ గౌడ్, సందీప్ గౌడ్, కోట్ల కిరణ్, షేక్ జమీర్ ఖాదర్ షరీఫ్, జహంగీర్, షేక్ సర్ఫరోస్, సునీత రెడ్డి, విజితా రెడ్డి, లావణ్య, శాంతమ్మ, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్ డీ మ్యాథమాటిక్స్ లో కృష్ణవేణి స్కూల్ ప్రతిభ

విశ్వంభర, మహబూబాబాద్ : హైదరాబాదులో నిర్వహించిన బ్రెయిన్ డీ మాథెమాటిక్స్ స్టేట్ లెవెల్ ఛాంపియన్షిప్ పోటీలలో రాష్ట్రం నలుమూలల నుండి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ పురం భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిష్టాత్మక పోటీలలో జిల్లా కేంద్రంలోని మా కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ స్టేట్ లెవెల్ గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించడం చాలా గర్వకారణం అని, ఈ విజయాన్ని సాధించిన సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో అభినందన సభ ఏర్పాటు చేశారు . ఛాంపియన్షిప్ లో గెలిచిన విద్యార్థులు హజీరా ,సాదియా, లోషన్ నా యక్, హర్షితా రాథోడ్, జే నేహా వీరు తమ ప్రతిభతో ఛాంపియన్షిప్ ట్రోఫీని గెలుచుకుందని అన్నారు .చాలా చక్కగా వారు మాథ్స్ లో ప్రదర్శించిన తీరు అద్భుతం అని రాష్ట్ర స్థాయిలో మన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ను నిలిపి నందుకు వారిని అభినందించారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ ప్రీతి రెడ్డి ,లు పాఠశాల ఉపాధ్యాయ, బృందం విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు .

ఇసుక ట్రాక్టర్లు, నల్లబెల్లం పట్టుకున్న పోలీసులు..11 మందిపై కేసు నమోదు

విశ్వంభర, నెల్లికుదురు: అక్రమ ఇసుక రవాణా కు పాల్పడుతున్న, నల్ల బెల్లం తరలిస్తున్న 11 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపారు. మండలంలోని ఆకేరు వాగు నుంచి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణాకు పాల్పడుతున్న మునిగలవీడు గ్రామానికి చెందిన వంగూరి ఉదయ్ కుమార్,మాడ్గుల మహేష్ మదనతుర్తి గ్రామానికి చెందిన గుండెపాక ప్రశాంత్,బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల ఉపేందర్,పెరుమాండ్ల ప్రదీప్,రూప్ల తండా పరిధి చక్ర తండకు చెందిన జాతోత్ వీరన్న, కేసముద్రానికి చెందిన సారంపల్లీ ఉప్పలయ్య లపై కేసు నమోదు చేసి ఆరు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న రూ 2లక్షల విలువైన 20 క్వింటాళ్ల నల్ల బెల్లం,రూ.5 వేల విలువగల 50 కిలోల పట్టిక, రూ.2వేల విలువ గల 6 లీటర్ల గుడుంబా మండలంలోని నైనాల స్టేజి వద్ద పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో బొలెరో వాహనంలో పట్టు కొని సీజ్ చేసినట్లు ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు. ఇందుకు సంబంధించి మానుకోటకు చెందిన బానోత్ కిరణ్, గూడూరు కు చెందిన ఆలకుంట్ల అనిల్, ఆవులేగ తండాకు చెందిన గూగులోత నరేష్, బంజర కు చెందిన బానోత్ సాయి కిరణ్ లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

విశ్వంభర, చింతపల్లి: మండల పరిధి,లోని కుర్మేడ్ గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి, కేసు నమోదు చేశారు.మండలంలోనికుర్మెడు గ్రామ శివారులోబుధవారం పేకాట ఆడుతున్నారనే సమాచారం రావడంతో చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి తన సిబ్బందితో కలసి పేకాట శిబిరంపై దాడి చేసి, ఆరుగురు వ్యక్తులను అదు పులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి నాలుగు మోటార్ సైకిల్స్, ఆరు సెల్ ఫోన్లు రూ.16100 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

బార్ అసోసియేషన్‌కు సంపూర్ణ సహకారం

విశ్వంభర, సిద్దిపేట: ఇటీవల ఎన్నికైన సిద్దిపేట బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అభినందించారు. మంగళవారం రాత్రి నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గం, న్యాయవాదులు హరీశ్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన అధ్యక్షుడు, కార్యవర్గాన్ని శాలువాతో సత్కరించారు. బార్ అసోసియేషన్‌కు నా సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు రమేష్ బాబు, ఉపాధ్యక్షురాలు అరుణ, ప్రధాన కార్యదర్శి సదానందం, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు పూజ, కార్తీక్, ఫణి కిషోర్, రాజం, రాజేష్, రాములు, రాధాకృష్ణ శర్మ, మోహన్ లాల్, జనార్దన్, గోవర్ధన్ రెడ్డి, పాల సాయిరాం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.